# కర్నూలు | నంద్యాల వార్త

2 జూన్, 2023 శుక్రవారం పేజీలు 4


## రూ. 120.97 కోట్లు వైయస్ఆర్ రైతు భరోసా కింద రైతులకు జమ..



నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్త:
వైయస్ఆర్ రైతుభరోసా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి విడత పెట్టుబడి కింద 2,19,791 మంది రైతులకు రూ.120.97 కోట్లు నేరుగా జమ చేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వెల్లడించారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ బహిరంగ వేదిక నుంచి వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా వైయస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్, మరియు మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి కింద ఈఏడాది తొలి విడతగా 52.31 లక్షల మందికి రూ.3,934.25 కోట్లను కంప్యూటర్ బటన్‌నొక్కి నేరుగా రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 45,607 మంది రైతులకు రూ.25.08 కోట్లు, బనగానపల్లెలో 42,005 మందికి రూ.23.11 కోట్లు, డోన్‌లో 36,429 మందికి రూ.20.04 కోట్లు, నందికొట్కూరులో 29,543 మందికి రూ.16.24 కోట్లు, నంద్యాల్లో 24,527 మందికి రూ.13.50 కోట్లు, పాణ్యంలో 14,456 మందికి రూ.7.95 కోట్లు, శ్రీశైలంలో 27,224 మందికి రూ.15.02 కోట్లు వెరసి మొత్తం రూ.120.97 కోట్లు రైతుభరోసా కింద రైతులకు జమ చేయడం జరిగిందన్నారు. వంగాల భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ.13,500 ప్రకారం ఆర్థికసాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులకు చెక్కులను అందజేశారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్యవైశ్యులకు ఎలాంటి సహకారం కావాలన్నా టీజివి సంస్థలు ముందుంటాయి



కర్నూలు న్యూసిటి, జూన్ 1, ప్రభాతవార్త:
ఆర్యవైశ్యులకు ఎలాంటి సహకారం కావాలన్నా మా టీజివి సంస్థలు ఎల్లప్పుడు ముందుండి సహకారం అందిస్తున్నట్లు రాజ్యసభ మాజీ సభ్యుడు టీజి వెంకటేష్, టీజి భరత్‌లు అన్నారు. శ్రీశైలంలో అన్నసత్రానికి టీజీవి సంస్థల జూనియర్ చైర్మన్ టీజి భరత్ కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. శ్రీశైలంలోని మల్లిఖార్జున అన్నసత్ర సంఘం టీజి లక్ష్మీ వెంకటేష్ భవన్‌ను కొత్తగా నిర్మించారు. ఇందులో 150 గదులు డీలక్స్ రూంలను భక్తుల సౌకర్యార్థం నిర్మించారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్ కుటుంబ సమేతంగా కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టీజి భరత్ మాట్లాడుతూ ఈఅన్నదాన సత్రానికి ఇప్పటికే రూ.50 లక్షలు విరాళం ఇచ్చామని, ఇప్పుడు మరోక రూ.50 లక్షలు విరాళంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు రూ.50 లక్షల చెక్కును సత్రం నిర్వాహకులకు అందజేశారు. అన్నదాన సత్రానికి అడగకుండానే విరాళం ఇచ్చినందుకు టీజి వెంకటేష్, టీజి భరత్‌లకు సత్రం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వీరిని సత్రం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీజి కుంటు సభ్యులు అన్నసత్రం అధ్యక్షులు శ్యామ్‌సుందర్, ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఒరిజినాలిటి, పర్సనాలిటి, క్రెడిబిలిటి లేదు..!

- మహానాడు ఒక డ్రామా
- మేనిఫెస్టోను కాపీ కొట్టిన చంద్రబాబు
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



చంద్రబాబుకు ఒరిజినాలిటి,పర్సనాలిటీ,క్రెడిబిలిటి లేదని,మహానాడు ఒక డ్రామా అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్ రైతుభరోసా ఆర్థిక సహాయం పంపిణీ చేసేందుకు గురువారం పత్తికొండలో సెయింట్ జోసఫ్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా వరుసగా ఐదవ ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు మార్చి,ఏప్రిల్,మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ మొత్తాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ల్యాప్‌టాప్ బటన్ నొక్కిరైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు ఒరిజినాలిటి, పర్సనాలిటి,క్రెడిబిలిటి లేదని అన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేస్తే వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతన్నకు మొదటి నుంచి అండగా నిలిచామన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల కంటే మెరుగైన పాలన అందిస్తున్నామని తెలిపారు.

పత్తికొండ, ప్రభాతవార్త :

గత ప్రభుత్వ హయాంలో కరువు తాండవిస్తే నేడు ఎక్కడ చూసినా సస్యశ్యామలంగా ఉందన్నారు. మన ప్రభుత్వంలో విత్తనాల కోసం వేచివుండాల్సిన అవసరం లేదన్నారు. విత్తనాలు, మందుల కోసం గతంలో మాదిరిగా పడిగాపులు పడాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఓటు వెయ్యమని ధైర్యంగా అడిగే హక్కు కూడా చంద్రబాబుకు లేదన్నారు. వెన్నుపోటు పొడిచి చంపేసిన వ్యక్తినే కీర్తిస్తూ దండలు వేస్తున్నారన్నారు. రాజమండ్రి మహానాడులో చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో ప్రతిఎన్నికలోను ఓ వేషం వేశారన్నారు. ఈయనకు విలువలు,విశ్వసనీయత లేవన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించి అన్నదాతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం వైసిపిదేనన్నారు. ఐదవ ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని అందించడం ద్వారా వ్యవసాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దీంతో గ్రామ సీమలో సాగుబడిని పండుగ వాతావరణంలో చేపడుతున్నారన్నారు. వాస్తవ సాగుదార్లందరికి సాయం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా ఈ ఖరీఫ్ సీజన్‌కు లబ్దిదారుల సంఖ్య కూడా భారీగా పెరిగిందన్నారు. రైతుభరోసాతో పాటు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు సీజన్ ముగియక ముందే పంట నష్ట పరిహారం

• వివరాలు 2లో

# పెళ్లికి వచ్చి.. పరలోకాలకు..!

- పిడుగుపడి ఇద్దరు మృతి..ఇద్దరికి గాయాలు..
- విరుపాపురంలో అలముకున్న విషాదచాయలు







హాలహర్వి, జూన్ 1,ప్రభాతవార్త :
పెళ్లికి వచ్చి మృత్యుఒడిలోకి చేరుకున్న సంఘటన హాలహర్వి మండలంలోని విరుపాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు విరుపాపురం గ్రామానికి చెందిన కీర్తనగౌడ్ కుమారుడు పెళ్లికి కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన శేఖర్‌గౌడ్(31), శిరుగుప్ప తాలుక బొమ్మలాపురం గ్రామానికి చెందిన బసవరాజుగౌడ్(30), బళ్లారికి చెందిన తిమ్మారెడ్డి,హొస్పేటకు చెందిన బసవన్న గౌడ్‌లు నలుగురు గురువారం విరుపాపురం గ్రామంలో జరిగే కీర్తనగౌడ్ కుమారుడి పెళ్లికి వచ్చారు. పెళ్లి వేడుకలు ముగించుకుని భోజనాలు చేసి గ్రామశివారంలో ఉండే శ్రీ బలుగోట బసవేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఉన్న చెట్టు కింద ఈ నలుగురు సేద తీర్చుకోవడానికి వెళ్లారు. అక్కడ చెట్టు కింద నిద్రిస్తూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ సమయంలో భారీగా ఉరుములు,మెరుపులు వచ్చాయి. ఈదురుగాలులు,భారీ వర్షం కురిసింది. భారీ ఉరుములు, మెరుపులకు నలుగురు వ్యక్తులు విశ్రాంతి తీసుకుంటున్న చెట్టుకు ఒక్కసారిగా పిడుగుపడింది. పిడుగు పడడంతో చుట్టుపక్కన ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురై కేకలు వేసుకుంటూ పరుగులు తీశారు. ఆ చెట్టు కింద విశ్రాంతి తీసుకుంటున్న ఉత్తనూరు గ్రామానికి చెందిన శేఖర్‌గౌడ్, బొమ్మలాపురం గ్రామానికి బసవరాజుగౌడ్‌లపై పిడుగు పడడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. వారి పక్కనున్న తిమ్మారెడ్డి,బసవన్నగౌడ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని హాలహర్వి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న హాలహర్వి పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్,పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్,పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కుమార్,విరుపాపురం సర్పంచ్ మోక మల్లిలు సంఘటన స్థలానికి చేరుకుని పిడుగుపాటుకు గల కారణాలు తెలుసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన తిమ్మారెడ్డి,బసవన్నగౌడ్‌లను కూడా చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందడంతో విరుపాపురం గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. అలాగే విరుపాపురం గ్రామంలో పిడుగుపాటుకు గురై శేఖర్‌గౌడ్, బసవరాజుగౌడ్‌లు మృతిచెందిన సంఘటన తెలుసుకున్న పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్,హాలహర్వి తహశీల్దార్ మల్లికార్జునస్వామిలు విరుపాపురం గ్రామానికి వెళ్లారు. పిడుగుపడిన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ప్రజలతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలంలో భారీగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని కావున ఉరుములు,మెరుపులు భారీ వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు చెట్టు కిందకు వెళ్లకూడదని తెలిపారు. చెట్టు కింద తలదాచుకుంటూ పిడుగుపడే అవకాశం ఉందని వారు తెలిపారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.



# నవనంధుల కోటలో.. సైకిల్‌వీరులు ఎవరో..!?

: నంద్యాల తెలుగు దేశం పార్టిలో నాల్గు స్థంభాలాట?
: భూమా వారసులకా..? తండ్రి, కొడుకులకా..? ఐదవ వ్యక్తి ఎవికా..?
: నంద్యాల సైకిల్ పార్టిలో పాండవనీయం.







రాయసీమలో ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న నవ నందుల కోట అయిన నంద్యాల తెలుగు దేశం పార్టిలో బారతలోని పాండవనీయంగా మారింది. సైకిల్ టికెట్టు కోసం ఏకంగా పంచపాండవు లాగా నాకంటే నాకు అంటు ముందుకు సాగుతున్నారు. ఇద్దరకు అన్నదమ్ములు, కాగా మరో ఇద్దరు తండ్రికొడుకులు కాగా ఐదవ వ్యక్తి అయన బ్రాండు వెనుక నేనున్నానంటు సైకిల్ టికెట్టు నాదే అంటు పావులు కదుపుతున్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాల అంటే ఎంతో ఘన చరిత్ర కలిగిన అసెంబ్లీ పార్లమెంటు నియోజక వర్గంలో ఇక్కడ నుండి మహా మహువులు పోటీ చేసి విజయం సాదించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన డాకనాలు ఉన్నాయి. అలాంటే నంద్యాల నియోజక వర్గంలో నేడుసైకిల్ టికెట్టు కోసం ఐదు మంది రంగంలో ఉన్నారు. అందులో ఇద్దరు తండ్రి కోడుకులు కాగా మరో ఇద్దరు అన్నదమ్ములు మరొక వ్యక్తి అయన స్థానము నాదే అంటు కింది నుండి పావులు కదుపుతున్నారు..

2లో

నంద్యాల,ప్రతినిధి :

# అంతా నా ఇష్టం.. కల్లూరు సబ్ రిజిస్టర్..!

: రాజకీయ ఒత్తిడి తో ఆ సర్వే నెంబర్ చేశా..
: రెగ్యులర్ సబ్ రిజిస్టర్‌ను చేస్తా అన్నందుకే..!?
: ఇక పై చేస్తా దిక్కు ఉన్నచోట చెప్పుకోండి ..
: పవర్ ఉంటే పనులు : కల్లూరు ఇన్చార్జి సబ్ రిజిస్టర్..
: అలవాటులో పోరపాటు జరుగుతాయి అన్న కల్లూరు సబ్ రిజిస్టర్..

రాష్ట్రంలో ఎవరికి అధికార బలం ఉంటే.. ఎటువంటి పనులైన జరిపించుకోవచ్చు . సామాన్యుడు ప్రభుత్వ శాఖక వెళ్లి పనిచేంచుకోవడానికి సంబంధిత అధికారులను కలిసినప్పుడు.. అధికారికి సామాన్యుడి దగ్గర నుండి పక్కా నిబందనలను పాటించి శతవిధాలుగా అతన్ని తిప్పి.. చివరిగా మీకు ఏమి కావాలి చెప్పండి సార్ అనే స్థాయికి వచ్చేలా సామాన్యుడిని అధికారులు తిప్పుతు తీసుకస్తున్నట్లు ప్రస్తుతం సమాజంలో చర్చ... అధికారి తప్పు చేసిన విషయంపై సామాన్యుడు ప్రశ్నిస్తే అధికారుల్ని బెదిరిస్తున్నాడు అని.. ఎటువంటి లబ్ధి ఆశించకుండా సామాన్యుడికి న్యాయం ఎలా దొరుకుతుదో అర్థం కావడం లేదు.. నీతి నిజాయితీ నిబద్ధతతో ఉన్నప్పుడు కులాలు బ్యాక్ సపోర్టు అవసరం లేదు కదా.. కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సామాన్యుడి పట్ల సబ్ రిజిస్టర్ నిర్వహిస్తున తీరు ఈ కోణంలో ఉన్నట్లు.. సబ్ రిజిస్టర్ కార్యాలయనికి వెళ్లిన ప్రతి వ్యక్తి ఆవేదన చెందుతున్నట్లు స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.



కర్నూలు క్రైమ్, జూన్, 01, ప్రభాతవార్త ః
కర్నూలు జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న కల్లూరు ఇంచార్జి సబ్ రిజిస్టర్ చైతన్య రాజు కల్లూరు గ్రామపు పంచాయతీ సర్వే నంబర్ 320 వోక్క బోర్డు భూమిని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఆ సర్వే నెంబర్ కు ఆయనే సబ్ డివిజన్ ఏర్పరిచి పలుమార్లు రిజిస్టర్ చేశాడు.డాక్యుమెంట్ నెంబర్లు 17 94/20 23 16 2 20 23వ తేదిన ఈ రిజిస్టర్లు స్థానిక రాజకీయ ప్రెజర్ తో రిజిస్టర్ చేసినట్లు తెలుపుతున్నారు.అలాగే 11 /5/ 23వ తేదిన ఇదే 320/1 సర్వే నెంబర్ లో మరోకటి ప్రభుత్వ నిబందనలను తుంగలో తోక్కి సబ్ రిజిస్టర్ బంధువులకు వారి తాలూక వారికి వర్తించవు అన్న కోణంలో సబ్ రిజిస్టర్ చేయడం సబబు కాదని నిబంధనలను చూపించి పలు మార్లు ఆఫీస్ చూట్టు తిప్పుతుండడంతో దెబ్బతిన్న ప్రజలు బహిరంగంగా అధికారులను తిట్టిపోస్తున్నారు.అసలు రాజకీయ నాయకుడు ప్రెజర్ తో చేశారో లేక రిజిస్టర్ చేయించుకున్న వారితో డబ్బులు తీసుకుని అక్రమంగా చేశారో తెలియదు కానీ రాజకీయ నాయకుడ ఆయన బంధువు పేర్లు మాత్రం బహిరంగంగా కల్లూరు సబ్ రిజిస్టర్ వాడుకోవడం కరెక్టో తప్పు అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కు వచ్చిన ప్రజలు మాత్రం అయోమయ పరిస్థితిలో పడిపోయారు.ఈ విధంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రిజిస్టర్‌కు వచ్చిన ప్రజలను ఇష్టానుసారంగా మాట్లాడుతూ విధులు కొనసాగిస్తున్న ఈ సబ్ రిజిస్టర్ను ఉన్నతాధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

**కల్లూరు ఇంచార్జి సబ్ రిజిస్టర్ వివరణ ః**




సంబంధిత రిజిస్ట్రేషన్ లపై కల్లూరు సబ్ రిజిస్టర్ ను వార్త విలేఖరి వివరణ కోరగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకొండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారు

**ఇంచార్జి డీఆర్ వివరణః** ఈ విషయం పై ఇన్చార్జి డిఆర్ ను వివరణ కోరగా రెగ్యులర్ డిఆర్‌కు తెలుపమని వివరణ ఇచ్చారు.

# పిడుగు పాటుకు రైతు మృతి..!

- స్పృహ కోల్పోయిన రైతు భార్య..
- పొలం నుండి కుమారులను పంపివేసిన రైతు..



వందగల్లు(కోసిగి), జూన్ 1, ప్రభాతవార్త
పొలంలో వేసిన కనకాంబరాలకు సంబందించి నీరు పెట్టడానికి భార్య పిల్లలతో వెళ్లిన బోయ చిన్న వీరేష్(35) అనే రైతు పిడుగు పాటుకు మృతి చెందగా భార్య రత్నమ్మ పిడుగు ప్రభావంతో స్పృహ కోల్పోయిన సంఘటన గురువారం సాయంత్రం కోసిగి మండలంలోని వందగల్లు గ్రామంలో చోటు చేసుకుంది..వివరాలను పరిశీలిస్తే.. వందగల్లు గ్రామానికి చెందిన బోయ చిన్న వీరేష్ అనే రైతు తనకున్న రెండు ఎకరాల పొలంలో కనకాంబరాలను సాగు చేసాడు.. బోరు కింద వేసిన ఈ కనకాంబరాల పంటకు సంబందించి గురువారం పొలానికి నీరు కట్టేందుకు వెళ్లాడు..ఈయనతో పాటు తన భార్య రత్నమ్మ, ఇద్దరు కుమారులు కూడా వెంట వెళ్లారు.. ఉదయం నుండి పొలంలో పనులు చేసుకుంటున్న తరుణంలో సాయంత్రం వేళ ఒక్కసారి వాతావరణం మార్పు చెందింది.. ఉరుములు మొదలు కావడంతో తన ఇద్దరు పిల్లలను ఇంటికి పంపి పనులు అయిపోయిన తరువాత ఇద్దరం వస్తామని చెప్పారు.. కాగా సాయంత్రం ఉరుములు మెరుపులు, ఈదుర గాలులతో వర్షం కురిసింది.. పొలంలో ఉండే వీరు వెంటనే తల దాల్చుకోవడానికి పక్కనే ఉన్న చెట్టు చెంతకు చేరారు.. అయితే అకస్మత్తుగా ఉరుము ఉరిమి పిడుగు చెట్టుపై పడడంతో చెట్టు కింద ఉన్న రైతుపై కూడా పిడుగు పడడంతో అక్కడికక్కడే రైతు వీరేష్ మృతి చెందగా పక్కనే ఉన్న రైతు భార్య రత్నమ్మ గాయాల పాలై పిడుగు ప్రభావంతో స్పృహ కోల్పోయింది..దీనిని గమనించిన పక్క రైతులు వెంటనే రైతు భార్య రత్నమ్మను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..రైతు కుటుంబాన్ని చూసి గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.. రాష్ట్ర ముఖ్యమంత్రి పత్తికొండలో రైతు సంక్షేమం కోసం రైతు భరోసా కింద నగదును విడుదల చేసారు.. అయితే ఇదే సమయంలో కోసిగి ప్రాంతంలో రైతు పిడుగుపాటుకు మృతి చెందడం విచారకరమని పలువురు చింతిస్తున్నారు..

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఆర్థర్



నందికొట్కూరు, జూన్ 1, ప్రభాతవార్త:
కర్నూలు జిల్లా పత్తికొండలో వై.ఎస్.ఆర్. రైతు భరోసా ఆర్థిక సహాయం పంపిణి చేసే కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్..జగన్‌మోహన్‌రెడ్డికి నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఘన స్వాగతం పలికారు. గురువారం విజయవాడ గన్నవరం ఎయిర్‌ఫోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు 9గంటలకు చేరుకున్న సి.యం.కు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అలాగే నియోజకవర్గం సమస్యలు వివరించినట్లుగా తెలిసింది.

## నాగలూటి గ్రామంలో గాలివాన బీభత్సం

మిడుతూరు, జూన్01, ప్రభాతవార్త :
మండలంలోని నాగలూటి గ్రామంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సానికి విద్యుత్ స్తంభాలు, అక్కడక్కడ చెట్లు నేలకొరిగాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా నేలకొరిగాయి. ఉదయం నుంచి వాతావరణం పొడిగా ఉన్నా సాయంత్రమయ్యాక ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో వర్షం పడగా దానికి గాలితోడు కావడంతో చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా నేలకొరిగాయి. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు సర్పంచ్ ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డిలు తెలిపారు.



# చంద్రబాబుకు ఒరిజినాలిటి, పర్సనాలిటీ, క్రెడిబిలిటి లేదు..

(మొదటి పేజీ తరువాయి ) :
2023-24సీజన్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా రైతు కుటుంబాలకు రూ.7500లు చొప్పున తొలివిడతగా 52.31లక్షల రైతులకు రూ.3,923.22కోట్ల పెట్టుబడి సాయంతో పాటు ఈ ఏడాది మార్చి,ఏప్రిల్,మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన 51వేల మంది రైతులకు రూ.53.62కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సీడీని అందివ్వగలిగామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నాలుగేళ్ల వ్యవధిలో మీ బిడ్డ ప్రభుత్వం రైతన్నలకు వివిధ పథకాల ద్వారా రూ.1,61,236.72కోట్ల మేర నేరుగా సాయాన్ని అందించడం జరిగిందని గర్వంగా చెబుతున్నా రన్నారు. రైతుభరోసా కింద ప్రతి ఏడాది మూడు విడతల్లో మొత్తం రూ.13500లు చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే ఇన్‌పుట్ సబ్సీడీని అందించడంలో రాష్ట్ర చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయలేని విధంగా చరిత్రనే తిరగరాసిన ఘనత మన వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో కరువు తాండవించేదన్నారు. ఈక్రాప్ అనే మాటే లేదన్నారు. ధాన్యం సేకరణ లేదు, సబ్సీడీ లేదు,సబ్సీడీ విత్తనాలు,ఎరువులు లేవన్నారు. రైతన్నలకు వ్యవసాయ సలహాదారులు లేరన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వ హయాంలో ఆ పరిస్థితులు లేవన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన,జగనన్న విద్యాకానుక,వైఎస్సార్ ఆసరా,పెన్షన్ కానుక, ఇంటి పట్టాల పంపిణీ,జగనన్న గోరుముద్ద,వసతి దీవెన, అమ్మఒడి, జగనన్న తోడు,ఈబిసి నేస్తం,నేతన్న నేస్తం,కాపు నేస్తం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా జిల్లాలో 2,06,96,000 లబ్దిదారులకు రూ.5,380కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం జమచేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వ్యవసాయం దండగా అన్న గత ప్రభుత్వ తీరును మార్చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మొట్టమొదటిసారిగా పత్తికొండ నియోజకవర్గంలో రైతు శ్రేయస్సు కోసం చేపట్టే బృహత్తర కార్యక్రమానికి వేదికగా మా జగనన్న అడుగులు ఇక్కడ పడటం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది నుంచే రైతుభరోసా సాయం పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చారంటే సిఎం జగన్‌కి రైతులపై ఉన్న అభిమానం,శ్రద్ధ ఎంతటిదో అర్థమవుతుందన్నారు. అన్నదాతకు వెన్నుగా నిలిచిన ప్రభుత్వంగా దేశంలోనే గుర్తింపు తెచ్చిన మన ముఖ్యమంత్రికి అందరి తరుపున ధన్య వాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

**జిల్లాకు సిఎం వరాల జల్లు :** ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల కోసం నిధులను మంజూరు చేస్తున్నట్లు గురువారం పర్యటన సందర్భంగా సిఎం జగన్ ప్రకటించారు. పత్తికొండ నియోజకవర్గానికి హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ నుండి రూ.300కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 68చెరువులకు నీరందించే ఇరిగేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఇందులో 38చెరువులు పత్తికొండ నియోజక వర్గంలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టును 1,2 నెలల్లో తానే వచ్చి జాతికి అంకితం చేస్తానన్నారు. గాజులదిన్నె రిజర్వాయర్‌కు హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ నుండి స్మూయిస్ ద్వారా 1టిఎంసి అదనపు సామర్థ్యం పెంపుతో 4టిఎంసిల నీటిని అందించేందుకు రూ.50కోట్లతో పనులు పూర్తి చేయడం ఈ ప్రాజెక్టు ద్వారా గోనెగండ్ల, కోడుమూరు మండలాలకు సాగునీరు, ఎమ్మిగనూరు, డోన్ పట్టణాలకు తాగునీటి భద్రత అందనుందన్నారు. రూ.160కోట్లతో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేసి నిర్వహణలో తీసుకొచ్చామన్నారు. కర్నూలు నగరంలో సుప్రసిద్ధ సిల్వర్ జూబ్లీ కాలేజీని రూ.140కోట్లతో అభివృద్ధి చేపట్టి అందుకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాబోవు రోజుల్లో కర్నూలు నగరంలో రూ.500కోట్ల వ్యయ అంచనాతో నేషనల్ లా యూనివర్సిటీ నిర్మాణం కోసం శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,జిల్లా ఇంచార్జ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్,కర్నూలు మేయర్ బివై రామయ్య,జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఎమ్మెల్సీలు మధుసూదన్,పోతుల సునీత,పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి,ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాల కృష్ణ ద్వివేది,హార్టికల్చర్ కమీషనర్ శ్రీధర్,ఏపి సీడ్ ఎండి శేఖర్‌బాబు,జిల్లా కలెక్టర్ జి సృజన ,జెసి నారపురెడ్డి మౌర్య,ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి,జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం







మహేశ్వరరెడ్డి,కూడా చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి,రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి శివప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# సిజేరియన్ చేస్తు శిశువు చేయి విడిచిన డాక్టర్

**ఆత్మకూరు జూన్ 01,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం లోని అశ్విని హస్పటల్ కు కొత్తపల్లె మండలానికి చెందిన భారతి అనే మహిళ ప్రసవం కోసం హస్పటల్ కు వెల్లగా సిజిరియన్ చేయాలని డాక్టర్ చెప్పగా సిజిరియన్ చేవించుకోవడానికి ఆపరేషన్ తియేటర్ కు వెల్లగా అక్కడ గైనకాలజిస్టు బదులు వైద్యుడు అనంతయాదవ్ శస్త్రచికిత్స చేశాడు.శిశువుని బయటికి తీసే సమయంలో శిశవు ఎడమ చెయ్యి విరిగి పోవడమైనది.వెంటనే శిశువుకు ఎక్స్‌రే తీయగా ఎడమచెయ్యి మూడు భాగాలుగా ఇరగడమైనది.వెంటనే మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రవేట్ హస్పటల్ కు పంపడమైనది అక్కడ కట్టుకట్టి మొదట ప్రవేట్ హస్పటల్ లో అడ్మిట్ కావడం వల్ల ఇక్కడ చేర్చుకోమని చెప్పగా తిరిగి ఆత్మకూరు పట్టణం లోని ఓ ప్రవేట్ హస్పటల్ లో వైద్యం చేహిస్తున్నారు.హస్పటల్ యాజమాన్యం నిర్లక్షం వల్ల ఇలా జరిగిందని వారిపై చర్య తీసుకోవాలని శిశువు తండ్రి పోలీస్ లకు పిర్యాదుచేయడమైనది.

# ఏపీజిబి అధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నంద్యాల హాస్పటల్, జూన్ 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం నందు బ్యాంకు రీజినల్ మేనేజర్ పి ఎస్ నవీన్‌కుమార్ అధ్వర్యంలో బ్యాంకు 18వ అవతరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏపీజిబి ఏర్పడి 17 సంవత్సరాలు పూర్తిచేసుకొని 18వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా బ్యాంకు అందిస్తున్నటువంటి వివిధ రకాల సేవల గురించి వివరించారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 నాటికి రూ.2568 కోట్ల డిపాజిట్లు, రూ.2595 కోట్ల రుణాలు వ్యాపారం చేసిందన్నారు. డిపాజిట్లపై అన్ని ప్రభుత్వ బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ ఇస్తుందని అత్యధిక భద్రత కల్పిస్తుందన్నారు. ప్రగతి సిరి డిపాజిట్‌పై 400 రోజులకు 7.15 శాతం ఇస్తుందన్నారు. అలాగే సీనియర్ సిటిజన్లకు కూడ 0.75 శాతం, మహిళలకు అదనంగా 0.05 శాతం వడ్డీ లభిస్తుందని తెపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు అడిషనల్ సూపరింటెండెంట్ డా.మహమ్మద్ బాష, బ్యాంకు సీనియర్ మేనేజర్‌లు తౌరి్యనాయక్, బి వంశీకృష్ణ, పి మోహన రామకృష్ణ, ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది, నంద్యాల పట్టణ, పరిసర ప్రాంత బ్రాంచి మేనేజర్లు, ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీకి విద్యార్థి ఎంపిక

**హొళగుంద,జూన్ 1,ప్రభాతవార్త :** జూన్-3 నుండి జూన్-5 తేదీ వరకు ముంబాయిలో జరిగే జాతీయ స్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీకి పి రాజామొహ్మద్ ఫయాజ్ పాల్గొంటారు. జాతీయ స్థాయిలో గెలుపొందితే అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్‌లో జరిగే పోటీలకు ఎంపిక చేస్తారని అలాగే థాయిలాండ్‌లో గెలుపొందితే పారిస్ నందు 2024లో జరగబోయే ఒలంపిక్‌లో పాల్గొంటారని ఐఆర్ఎస్ఎఫ్ అధినేత ప్రభాకర్ తెలిపారు. ఈ విద్యార్థిని తీర్చిదిద్దడంలో పిఈటి రాజు కృషి ఎనలేనిదని పాఠశాల కరస్పాండెంట్ షేక్షావలి అన్నారు.

# ఆలయ ఉద్యోగులు బదిలీ

**మహానంది, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులను వివిధ ఆలయాలకు బదిలీ చేస్తు ఉత్తర్వులు వచ్చాయి. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా మహా నందిలో విధులు నిర్వహించే శశిధర్‌రెడ్డి శ్రీకళాహస్తికి బదిలీచేశారు. నీలకంఠరాజు, నాగమల్లయ్యలను కస్సాపురానికి బదిలీ చేశారు. ఎలక్ట్రిషన్ వెంకటేశ్వర్లును శ్రీశైల ఆలయానికి బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీచేశారు. కాణిపాకం నుండి శ్రీదర్‌బాబు శ్రీశైలం నుండి చంద్రశేఖర్‌రెడ్డి మహానందికి బదిలీపై రానున్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.

**కొత్తపల్లి, జూన్1,ప్రభాతవార్త ;** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్తపల్లి ఎస్సై హుసేన్ భాష అన్నారు. ఆయన గురువారం మండలం లోని గువ్వలకుంట్ల గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు,రోడ్డుభద్రత ,రైతుల ఆత్మహత్యలు ,దొంగతనాల అప్రమత్తతపై పలుసూచనలు ఇచ్చారు.ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమైన సమస్యలు ఉంటె తమ దృష్టికి తీసుకరావాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గోన్నారు.

# సిఎం జగనన్నను కలిసిన సమీర్‌రెడ్డి

**వెల్దుర్తి,జూన్1,ప్రభాతవార్త :** ఐదో ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతుభరోసా పథకం ప్రారంభానికి పత్తికొండకు వచ్చిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)ను సచివాలయం,గృహసారథుల వెల్దుర్తి మండల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి సభావేదిక వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.సిఎం జగనన్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో కలిసి సమీర్‌రెడ్డిని పలకరించి,కరచాలనం చేశారు.ప్రభుత్వ సంక్షేమపథకాల గురించి ప్రతి గడపకు తెలిసేలా కృషి చేయాలన్నారు.నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు.

# 'ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్న ఎస్ఐ'

- అంబేద్కర్ సర్కిల్లో ఫ్లడ్ లైట్స్, సిసి కెమెరాల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు, ప్రజలు



**కొలిమిగుండ్ల, జూన్ 1, ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదాల నివారణకు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రజల నుండి ప్రశంశలు పొందుతున్నారు. మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని జమ్మలమడుగు మూడు రోడ్ల సర్కిల్లో రాత్రి సమయంలో లైటింగ్ లేక పోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, చాలా కాలంగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఓవైపు కడప జిల్లా జమ్మలమడుగు రహదారి, మరోవైపు అనంతపురం జిల్లా తాడిపత్రి, ఇంకోవైపు కొలిమిగుండ్ల టౌన్ మీదుగా నంద్యాల రహదారి ఇంతటి కీలకమైన సర్కిల్లో ఉదయం సాయంత్రం వేళల్లో ప్రతి సెకన్ కో వెహికల్ రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో జమ్మలమడుగు సర్కిల్లో డ్రైవర్లు ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా వాహనాలు ప్రమాదానికి గురవుతాయి. రోడ్డు రవాణా శాఖ అధికారులు సర్కిల్ మలుపు వున్నట్లు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. దీన్ని గుర్తించిన కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి జమ్మలమడుగు మూడు రోడ్ల సర్కిల్లో అత్యంత వెలుగునిచ్చే ఫ్లడ్ లైట్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రమాదాలను గుర్తించడానికి సర్కిల్లో సిసి కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు. సర్కిల్లో చీకట్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహన చోదకులు లైటింగ్ ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ చర్యలు ప్రమాదాల నివారణకు ఎంతగానో ఉపకరిస్తాయని పలువురు పెర్కొంటున్నారు. ఫ్లడ్ లైట్లు మరింత ఎత్తు పెంచి, హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేస్తామని ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు.

# సభకు భారీగా తరలిన వెల్దుర్తి మండల వైకాపా శ్రేణులు

**వెల్దుర్తి,జూన్ 1,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో గురువారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అధ్యక్షతన సిఎం జగనన్న చేతుల మీదుగా ఐదో ఏడాదిలో మొదటి విడత వైఎస్సార్ రైతుభరోసా పథకం ప్రారంభ సభకు వెల్దుర్తి మండల వైకాపా శ్రేణులు భారీగా తరలివెళ్లారు.మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,సచివాలయం,గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు,ఎంపిటిసిలు,వైకాపా నాయకులు,కార్యకర్తలు,సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు,వాలంటీర్లు,పొదుపుమహిళలు పత్తికొండకు వేలాదిగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,నాయకులు సూదేపల్లిశరభారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి మధుసూధనరెడ్డి, రత్నాపల్లి రమణారెడ్డి,బుక్కాపురం శంకర్‌రెడ్డి,పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి,నర్సాపురం క్రిష్ణారెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి,రామళ్లకోట మాధవస్వామి,రాధాక్రిష్ణారెడ్డి, వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్, బాగాని మాలిక్‌బాష,గుంటుపల్లి మహేంద్రారెడ్డి,బ్రహ్మం హాఫీజ్,క్రిష్ణాపురం యల్లస్వామి పాల్గొన్నారు.

# సిఎం సభ విజయవంతానికి కృషిచేసిన వారందరికి కృతజ్ఞతలు

**వెల్దుర్తి,జూన్1,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ రైతుభరోసా పథకం ప్రారంభం(సిఎం జగనన్న) సభకు పిలుపు ఇచ్చిన వెంటనే వచ్చి విజయవంతానికి కృషి చేసిన (వైకాపా శ్రేణులు)ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పత్తికొండ ఎమ్మెల్యే తనయుడు, వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్బంగా గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం జగనన్న సభకు ప్రజాప్రతినిధులు,వైకాపా నాయకులు,కార్యకర్తలు, సచివాలయం,గృహసారథుల మండల,గ్రామస్థాయి కన్వీనర్లు,వాలంటీర్లు,పొదుపుమహిళలు,రైతులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేశారన్నారు.ఈ సభతో పత్తికొండ పట్టణం దద్దరిల్లిందన్నారు. రాబోవు ఎన్నికల్లో ఇదే స్పూర్తితో తన తల్లి కంగాటి శ్రీదేవిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు.తమ కుటుంబంపై ఇంతటి అభిమానం చూపిన మీరందరికి రుణపడి ఉంటామన్నారు.

# ఈనెల 4 నుంచి ఐఐఐటిలో అన్‌లైన్‌లో ధరఖాస్తులు

**నంద్యాల విద్య, జూన్ 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని ఐఐఐటిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. విద్యార్థులు ఈనెల 4వ తేది నుంచి అన్‌లైన్‌లో ధరఖాస్తులు సమర్పించుకోవాలని అందుకు సంబంధించిన అర్హత, ఎంపిక, విధి విధానాలను ప్రభుత్వం రూపొందించింది. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు అదనంగా 4 శాతం మార్కులు కేటాయిస్తారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడ ఈప్రవేశానికి అర్హులు. 10వ తరగతి మార్కుల అధారంగా మార్కులు సమానంగా వస్తే విధి విధానం రూపొందించారు. మొదటిగా గణితంలో ఎక్కువ మార్కులు, రెండవదిగా జనరల్‌సైన్స్‌లో ఎక్కువ మార్కులు, మూడవదిగా ఇంగ్లీషులో, నాల్గవదిగా సోషల్ స్టడీస్‌లో, 5వదిగా ఫస్ట్ ల్యాంగేజ్‌లో ఎక్కువ మార్కులు, ఆ తరువాత పుట్టిన తేది ప్రకారం ఎక్కువ వయసు గల విద్యార్థి, చివరిగా హాల్‌టిక్కెట్ నంబరు నుంచి పొందిన అత్యల్ప సంఖ్య ప్రకారం ఎంపిక చేసుకుంటారు. ధరఖాస్తు రుసుంకు అభ్యర్థులు రూ.250లు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.150లు అన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రంలోని ఐఐఐటి కళాశాలల్లో విద్యార్థులు ఎంపిక కావడం కోసం వారు ఎన్నో సంవత్సరాలుగా కలలకు రూపకల్పనగా ఈఅన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియచేపట్టారు.

# నవనంధుల కోటలో.. సైకిల్‌వీరులు ఎవరో..!?

(మొదటి పేజీ తరువాయి ) :
ముఖ్యంగా నంద్యాల నియోజక వర్గంలో ముస్లీం కమ్యునిటి, అదికము అలాగే అర్యవైశ్యులు అనంతరము కాపు సామాజిక వర్గం బలంగా ఉంది. దీనిని అది నుండిముస్లీంచ రెడ్డి సామాజిక వర్గం క్యాస్ చేసుకుంటు వస్తుంది.ఇందులో బాగంగా ముస్లీం సామాజిక వర్గంలో అదికముగా యంయండిఫరూక్ క్యాస్ చేసుకున్నారు మూడు సార్లు మంత్రి పదవి సైకిల్ పార్టి మంత్రి అయ్యారు. అనంతరము యంపిగా పోటీ చేసి అపజయం పాలు కావడము జరిగింది.అనంతరము రెడ్డి సామాజిక వర్గంలో కాంగ్రెస్ పార్టి తరుపున రామనాదరెడ్డి విజయం సాదించారు. అటు తర్వాత భూమా నాగిరెడ్డి నదనందుల కోట అడుగుపెట్టారు మూడసార్లు యంపిగా ఒక సారి శాసన సభ్యులుగా ఘనవిజయం సాదించారు. అనుహ్యంగా అయన వైసిపి తరుపున పోటీ చేసి తెలుగు దేశం పార్టి తీర్థము పుచ్చుకున్నారు. అలాగే అయన అతని బార్య భూమాశోబానాగిరెడ్డిలు తెలుగు దేశంలో కొనసాగారు. అనుహ్యంగా వైసిపిలోకి చేరి నంద్యాల శాసన సభ్యునిగా ఎన్నికై అనంతరము జరిగిన పరిమానాల దృశ్యం వైసిపిని వీడి తిరిగి మాతృపార్టి తీర్థము పుచ్చుకున్నారు. ఈపరం పరలో భూమా స్వర్గస్తులు అయ్యారు. దీనితో అయన కుమార్తె అళ్లగడ్డ శాసన సభ్యురాలుగా కొనసాగుతున్న అఖిలప్రియను చంద్రబాబు మంత్రిన చేశారు ఇలాంటి తరుణంలో నంద్యాల ఉప ఎన్నిక అనివార్యము అయింది.దీనితో భూమా అన్నకుమారుడు ప్రస్తుల తెలుగు దేశం పార్టి ఇంచార్జి అయిన భూమా బ్రహ్మానందరెడ్డి రంగ ప్రవేషము చేశారు దీనితో అక్కడ అయన బారీ మెజార్టితో విజయం సాదించారు. అటు తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో వైసిపి పార్టి తరుపున రవిచంద్రకిశోరురెడ్డి విజయం సాదించారు.దీనితో భూమా బ్రహ్మానందరెడ్డి ఇంచార్జిగా కొనసాగతున్నారు.దీనితో నంద్యాలో తిరిగి పూర్వ వైభవము కోసం తెలుగు దేశం నాయకులు శతవిదాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో సైకిల్ టికెట్లు కోసము తండ్రి కొడుకుల యంయిడి ఫరూక్ లేదా తన కుమారుడు ఫిరోజ్‌కు టికెట్టు ఇవ్వాలని ఫరూక్ పావులు కదపుతున్నట్లు సమాచారము అలాగే భూమా బ్రాండు వెనుక హస్తం నాదే అంటు భూమా అత్మగా చెపుకుంటున్న ఎవి సుబ్బారెడ్డి టికెట్టు నాదే అదే అంటు ముందుకు సాగుతున్నారు. ఇలాంటి తరుణంలో భూమా వారసుడైన ప్రస్తుత తెలుగు దేశం ఇంచార్జి అయిన భూమా బ్రహ్మానందరెడ్డి తిరిగి టికెట్టు నాకే అంటు సైలెంటుగా ముందుకు సాగుతున్నారు. ఇలాంటి తరుణంలో భూమా రక్తం మేము అయన అసలైన వారసులము మేము అంటు భూమా అఖిలప్రియ అమె తమ్ముడు భూమా జగత విఖ్యాత్‌రెడ్డిని వెంట వేసుకుని నంద్యాల్లో సొంతగా కార్యాలయంప్రారంబించి సభలో సమావేషాలు ఏర్పాట్లు చేస్తున్నారు. టికెట్టు మాతండ్రికి అసలైన వారసుడు భూమా విఖ్యాత రెడ్డి టికెట్టు కావాలని నంద్యాలోనే మకాం వేశారు ఇలాంటి తరుణంలో యువగళం పాదయాత్ర నంద్యాలోకి ప్రవేషము జరిగింది.నంద్యాల మండలంలోని కొత్తపల్లెలో యువగళ సాగుతుండగా అక్కడ ఎవి,అఖిలప్రియ మద్యన ఘర్షన చోటు చేసుకుంది అందులో ఎవిపై దాడి జరిగింది.దీనితో అఖిలప్రియను పోలీసులు అరెస్టు చేశారు.అనంతరము 10 రోజులు పిదప బెయిల్‌పై విడుదల అయింది.ఇలా నవనందులు కోట సైకిల్ స్వారీ చేయడానికి ఐదుగురు నాకు కాదు నాకు అంటు పావులు కదపుతున్నారు.మరి అదిష్టానము సైకిలను పాండవనీయంగా మారి నంద్యాల టికెట్టు ఎవరికి సొంతమో వేచి చూడాలి మరీ?

# నాట్యాన్ని అశయంగా.. నర్తన సురేషం

**నంద్యాల టెక్కె, జూన్ 1, ప్రభాతవార్త:** సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన సురేష్ కృష్ణ నాట్యాన్ని అశయంగా మలుచుకొని విద్యను కొనసాగిస్తున్నారు. నంద్యాల జిల్లా అయ్యలూరు మెట్టకు చెందిన గుర్రమ్మ, కృష్ణ దంపతుల కుమారు సురేష్ చిన్నతనం నుండే నాట్యం, సంగీతం, అధ్యాత్మిక విశేషాలపై అసక్తి వ్యక్తపరిచేవాడు. ఏ సినిమాలో, టివిల్లో, శాస్త్రీయ నృత్యం కనిపించినా తనకు తెలియకుండానే కాళ్లు చేతుల్లో కదలికలు మొదలయ్యేవి. ఏ దేవాలయం నందు నాట్య ప్రదర్శన చూసినా లీనమైపోయేవారు. రావుస్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూనే నాట్యాచార్యులు నరసింహులు వద్ద శిక్షణ ప్రారంభించారు. అనంతరం తిరుపతి నందు సంగీత కళాశాలలో బిఏ (డిగ్రీ) భరత నాట్యం, సంగీతం పూర్తిచేశారు. ప్రస్తుతం ఎంఏ (పిజి) నందు భరతనాట్యంలో రెండవ సంవత్సరం నందు శిక్షణ పొందుచున్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో వందల ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా మంచి మంచి నృత్యమార్పులు చేసి ప్రదర్శనలిచ్చి అందరి మన్ననలు పొందడానికి ప్రయత్నిస్తామన్నారు. అన్‌లైన్ ద్వారా విదేశీయులకు భారతీయ నాట్య కళలను అందించాలన్నదే ధ్యేయంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# వెల్దుర్తి మండల సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలి

**కర్నూలు మున్సిపల్, జూన్ 1, ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, మండల కార్యదర్శి టి కృష్ణలు డిమాండ్ చేశారు.ఈసందర్భంగా కర్నూలు జిల్లా డిఆర్వో నాగేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాధవకృష్ణ, బాల రాజులు మాట్లాడుతూ వెల్దుర్థి మండలంలో రోజు రోజుకు భూముల సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అయితే భూముల సమస్యలపై సర్వే చలానలు కట్టిన నెలలు గడుస్తున్నా సర్వే చేయకుండా రైతులను ఎమ్మార్వో అఫీసు చుట్టు తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. సర్వేయర్ హేమంత్‌రెడ్డిని కలిస్తే రేపో, మాపో, ఎల్లుండి రాపో అని చెప్పి రైతులను మభ్యపెడుతున్నారు. చలానలు కట్టి నెలలు గడుస్తున్నా ఆ పొలం వైపు కన్నెత్తి చూడకుండా వ్యవహరిస్తున్నారు. తక్షణమే రైతుల సమస్యలు పరిష్కరించలేని సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు సీమోను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న మాట...వరాల మూట

**నందవరం, జూన్ 1, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అదును చూసి విసిరిన పథకాల బాణాలు వైసీపీని చిత్తు చేస్తాయని మహిళలు, యువత, రైతులు, పేదలు, బసి వర్గాలు ఈ పథకాలకు ఖచ్చితంగా పట్టం కడతారని టిడిపి క్లస్టర్ ఇంచార్జి కాసింవలి బాషలు ధీమా వ్యక్తం చేశారు. మహానాడు మీని మ్యానిఫెస్టో ద్వారా చంద్రబాబు అద్భుత పథకాలను ప్రకటించిన నేపథ్యంలో మండల పరిధిలోని మాచపురం గ్రామంలో క్రిస్టియర్ కమ్యూనిటి హాల్ దగ్గర ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అంచనాలకు మించి ఊహించని రీతిలో ప్రకటించిన ఆరు పథకాలు అందరికి చాల మేలు కలగజేస్తాయన్నారు. ఇవన్నీ రాబోయే ఎన్నికల్లో పార్టీని తిరుగులేకుండా అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు వెంకటరాముడు, టిడిపి ఉపాధ్యక్షులు దేవ సహాయం, దావీదు, హనుమంతు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 3న నగర పాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు మున్సిపల్, జూన్ 1, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ సర్వ సభ్య సమావేశం ఈనెల 3న ఉదయం 11 గంటలకు జరగనుంది. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలో జరగనున్న ఈ సమావేశానికి నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జరదొడ్డి సుధాకర్, కమిషనరు భార్గవ్ తేజ, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. మొత్తం 14 తీర్మాణాలతో పాటు పలు సప్లిమెంటరీ తీర్మాణాలపై చర్చించనున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో అక్రమ అరెస్టులను ఖండించండి

-సిపిఐ మండల కార్యదర్శి బి గిడ్డయ్య




**కర్నూలు మున్సిపల్, జూన్ 1, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా పత్తికొండకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా నిధులు ప్రారంభం పేరుతో రాజకీయప్రచార సభకు పత్తికొండకు వస్తున్న సందర్భంగా కర్నూలులో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్పను, పత్తికొండలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు నబిరసూల్‌తో పాటు సిపిఐ, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను జిల్లా వ్యాప్తంగా గృహనిర్బంధాలు, అరెస్టు చేయడం దుర్మార్గమని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ఖండించారు. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో పత్తికొండ పర్యటన ద్వారా జిల్లాకు ఒరిగిందేమి లేదని సభకు జిల్లా వ్యాప్తంగా అరెస్టులు చేసి అదుపులోకి తీసుకోవడం దారుణమని, ముఖ్యమంత్రి పర్యటన ఉందంటే వామపక్ష పార్టీ నాయకులను జిల్లాలో అరెస్టులు చేసి గృహనిర్భందాలు పరిపాటిగా మారిందని చట్టాలను, రాజ్యాంగాన్ని కాపాడలవసిన పోలీసులు వాటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని కంచె చేను మేసినట్లు ఉందని రాబోయే కాలంలో పోలీసుల నిర్బందకాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చ గోష్టి కార్యక్రమాలు నిర్వహిస్తామని అక్రమంగా అరెస్టుచేసిన వామపక్ష పార్టీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# న్యాయరాజధాని ఏమైంది జగన్‌రెడ్డి

**కర్నూలు న్యూసిటి, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో అర్భాటంగా కర్నూలు న్యాయరాజధాని జిల్లా ప్రజలను ముఖ్యంగా రాయలసీమ ప్రాంతవాసులను మోసగించారని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం అధ్యక్షులు కెఇ జగదీష్ అధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కర్నూలు టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యులుగా హాజరై సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను వంచించారనీ ఇందులో కర్నూలు జిల్లాను కూడ వారు వాడుకున్నారని న్యాయరాజధాని కర్నూలుకంటూ చెప్పిన జగన్ ఏ మోహం పెట్టుకొని జిల్లాలో అడుగుపెట్టారని ప్రశ్నించారు. కేవలం తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం మూడు రాజధానుల ప్రస్తావన తీసుకువచ్చి ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టెందుకే గానీ జగన్‌రెడ్డి రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. లీగల్‌సెల్ అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ మూడు రాజధానుల మాట ఇచ్చిన జగన్ ఈరోజు మాటమారుస్తు ప్రజలను మభ్యపెడుతున్నారని న్యాయరాజధాని విషయమై సుప్రీం కోర్టులో వారి న్యాయవాది చెప్పిన మాటలను గుర్తుచేశారు. కర్నూలు నందు రాయసీమ గర్జన పేరుతో సభ నిర్వహించి ప్రజలను, న్యాయవాదులను ఈరకంగా కూడ మోసగించారన్నారు. లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ న్యాయవాదులను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ప్రజలను మోసం చేయడం పెద్ద పనికాదన్నారు. వైసీపీ న్యాయవాదులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని ఏవరిని ప్రశ్నించాలో అలోచించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు యు వి లక్ష్మీ, విజయలక్ష్మీ, మాధవి,హరినాథ్ చౌదరి, శ్రీహరి, కె మద్దిష్, గణేష్‌సింగ్, వీరన్న, జీ నాగమణి, మోహన్‌బాబు, మాధవరెడ్డి, జీవన్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి విగ్రహా ప్రతిష్ట

**నందవరం, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనకవీడు పేట గ్రామంలో రామాయణ రచయిత మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట గురువారం వాల్మీకి సోదరుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహర్షి వాల్మీకి విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించిన అనంతరం రామప్ప దేవాలయం దగ్గర విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈసంరదర్భంగా వాల్మీకి సోదరులు మాట్లాడుతూ మహాపుణ్య కవి రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణ జన్ముడు, వాల్మీకి జీవితం ఎంత విలక్షణమైనదని వాల్మీకి తన జీవితకాలంలో పాపా పుణ్యం కర్మలను ప్రక్షాళన చేశాడు. తన రామాయణం ఇతిహాసం మానవుడు రచించిన తొలి గ్రంధం చారిత్రక పురుషుడైన సీతారాముల జీవితం రామాయణంగా ప్రసిద్ది చెందిన కథ 24,000 శ్లోకాలతో కూడిన రామాయణం భారతదేశం, హిందూ ధర్మాల చరిత్ర అని అన్నారు. ఈకార్యక్రమంలో వాల్మీకి నాయకులు విజిఆర్ కొండయ్య, జగ్గాపురం వీరన్న, బంగారు వెంకటేష్, రంముని నాయుడు, యాపిలయ్య, కృష్ణ తేజ పుండుకూరు రంగన్న, మధుబాబు నాయుడు, లక్ష్మన్న, రాఘవేంద్ర, నాగరాజు, గ్రామ వాల్మీకి పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా కూర్మనారాయణ జయంతి

**ఆస్పరి, జూన్ 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హాలిగేర గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి కూర్మనారాయణ క్షేత్రంలో కూర్మనారాయణ 10వ జయంతి మహోత్సవం గ్రామపెద్దలు,ఆలయ నిర్వాహకులు నరేష్ ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గురువారం కూర్మనారాయణ జయంతి,వైకుంఠ ఏకాదశి సందర్బంగా స్వామి వారికి పూజారి వీరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే స్వామి వారికి అభిషేకం,చందనాభిషేకం, పంచామృతాభిషేకం,అలంకరణ చేశారు. శ్రీ లక్ష్మీ అష్టోత్తర సహిత శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం,నక్షత్రములు 27,మానవులంతా ఏదో ఒక నక్షత్రంలో జన్మించి వుంటారు అందరు సుఖసంతోషాలతో ఉండాలని27 పారాయణములు నక్షత్రములుగా నిర్వహించబడ్డాయి. అవధూత హనుమప్ప తాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రాచీనమైన రావి వృక్షానికి ప్రత్యేక పూజలు సమీవృక్ష పూజలు,నాగదేవత పుట్టలకు పూజలు,వసుకి సర్పరాజం, అమృత కలశపూజ,స్వామి వారి చిత్రపటంతో శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణంతో గిరి ప్రదక్షిణలు నిర్వహించారు. కూర్మనారాయణ జయంతి కార్యక్రమానికి కర్నూలు లలిత పీఠాధిపతి సుబ్బుస్వామి పాల్గొని స్వామి వారి కార్యక్రమాలకు పాత్రులయ్యారు.

స్వయంభుగా కూర్మక్షేత్రం మహిమ : రాయలసీమలోనే కర్నూలు జిల్లా ఆస్పరి మండలం హాలిగేర గ్రామ సమీపంలో దివ్యక్షేత్రంలో విరజిల్లుతుందని ఈక్షేత్రంలో కూర్మ రూపంలో గుట్టలో స్వయంభుగా వెలసిన శ్రీ కూర్మ నారాయణ పక్కన వెలసిన శివలింగం లోపల గల పుట్ట వీటన్నింటికి గొడుగు పడుతున్నట్లుగా స్వప్త సిద్దంగా ఏర్పడిన గుహ ఉత్తర ముఖద్వారం(వైకుంఠ ద్వారం) ఎదురుగా ఉన్న అతి ప్రాచీణమైన అస్వస్త వృక్షం,శాకోబశాకలుగా విస్తరించింది. అందులో ఒక శాక 50నుండి 60అడుగుల వరకు ఏటవాలుగా పెరిగి భూమిని తాకి అక్కడి నుండి మరొక పెద్దవృక్షంగా పెరిగి ఎంతో అహ్లాదాన్ని కలిగిస్తుంది. కూర్మనారాయణను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భజరంగదళ్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి,గ్రామస్తులు రంగస్వామి,హనుమంతు,పెద్ద హనుమంతు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి నలుగురికి తీవ్రగాయాలు

**మహానంది, జూన్ 1, ప్రభాతవార్త:** మహానంది మండలం గోపవరం పెట్రోల్ బంకు సమీపంలో రెండు ద్విచక్రవాహానాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈసంఘటనలో ఒకరు మృతిచెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. నటరాజ్ (18)అనే యువకుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### చల్లా మధుసూధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చల్లా కుటుంబం

**అవుకు, జూన్ 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణాశాఖ సలహాదారుడు చల్లా మధుసూధ న్‌రెడ్డిని చల్లా కుటుంబ సభ్యులు గురువారం తాడేపల్లెలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మధుసూధన్‌రెడ్డిని కలువడం చాల ఆనందంగా ఉందని ఆయనకు అవుకు మండల సమస్యలను, అవుకు పట్టణాభివృద్ధి చేయాలని వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా చల్లా మధుసూధన్‌రెడ్డి అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో చల్లా విఘ్ణశ్వర్‌రెడ్డితో పాటు అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు ఉప సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వైయస్ఆర్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌ని కలిసిన చల్లా శ్రీలక్ష్మీ




**అవుకు, జూన్ 1, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా పత్తికొండలో రైతు భరోసా కార్యక్రమానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని అవుకు మండల జడ్పీటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ గురువారం కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో మండల సమస్యలను వివరించినట్లు ఆమె తెలిపారు. ఈసందర ్భంగా చల్లా శ్రీలక్ష్మీ విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలువడం చాల ఆనందంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో చల్లా శ్రీలక్ష్మీ కుమారులు చల్లా రాజ అభిషేక్ రెడ్డి, జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డి, చల్లా వి క్రాంత్‌రెడ్డి, చల్లా జగన్‌రెడ్డి, చల్లా చైతన్యరెడ్డిలు పాల్గొన్నారు.

## పిడుగుపడి డిగ్రీ విద్యార్థి మృతి



**ఉయ్యలవాడ, జూన్ 1, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండలంలోని తుడుమలదిన్నె గ్రామానికి చెందిన బందెల చ క్రవర్తి (18)అనే యువకుడు మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన బందెల ఓబులమ్మ, ఓబయ్య దంపతుల కుమారుడు చక్రవర్తి ఈసంవత ్సరం ఇంటర్ పూర్తిచేసుకొని డిగ్రీ చదువుతున్నట్లు వారు తెలిపారు. ఆయితే వేసవి సెలవులు కావడంతో గురువారం సాయంత్రం బర్రెలు మేపడానికి పొలానికి వెళ్లడం జరిగింది. పిడుగు పడడంతో బ ర్రె మృతిచెందగా చక్రవర్తి పడిపోయిన విషయం తెలుసుకొని ఆతనిని కోవెలకుంట్ల ఉదయానంద ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

## లారీ-స్కూటర్ ఢీ



**ఆస్పరి, జూన్ 1,ప్రభాతవార్త :** లారీ,స్కూటర్ ఢీకొని హనుమంతు అనే వ్యక్తి గాయాలపాలైన సంఘటన గురువారం మండల పరిధిలోని శంకరబండ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. ఆస్పరి నుండి శంకరబండకు స్కూటర్‌లో వెళ్తున్న హనుమంతు,ఆదోని నుండి పత్తికొండ వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో స్కూటర్‌పై వెళ్తున్న హనుమంతు కాలు నుజ్జు నుజ్జయింది. స్థానికులు గమనించి హనుమంతును ఆస్పరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరిక

:-సాదరంగా ఆహ్వానించిన తిక్కారెడ్డి



**మంత్రాలయం, జూన్ 1,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమై న మంత్రాలయం పట్టణానికి చెందిన కొతంమంది వైసిపి నాయకులు గురువారం టిడిపి పార్టీలోచేరారు. టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యంగా మంత్రాయలం వైసిపి పట్టణ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, బిందాస్, కెంచాల శేఖర్, ముని, డేవిడ్, వెంకటేష్ తదితర సుమారు పదిమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరారు. టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు .వైసిపి పార్టీలో తగిన గుర్తింపు లేనందున. ఆత్మగౌరవం చ ంపుకోలేక రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని గ్రహించి టిడిపి పార్టీలో చేరినట్లు అశోక్‌రెడ్డి తెలిపారు. ఇప్పటినుండి తిక్కారెడ్డి విజయానికి ఎల్లవేలలా పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నక్కి వెంకటేష్, అండే హనుమంతు, వట్టెప్ప నరసింహులు,

# మల్లికార్జున అన్న సత్రానికి రూ.కోటి విరాళమిచ్చిన టి.జీ భరత్





**శ్రీశైలంప్రాజెక్టు, జున్01,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున అన్న సత్రంకు రూ.కోటి రూపాయల విరాళంను టి.జి.భరత్ సత్ర నిర్వహులకు చెక్కును అందజేసారు.కాగా గురువారంనాడు మల్లికార్జున అన్న సత్రం ప్రారంబోత్సవ కార్యక్రమంనకు మాజి పార్లమెంటు సభ్యులు రాజ్యసభ,ప్రపంచ ఆర్యవైశ ్య మహసభ ఆధ్యక్షులు టి.జీ వెంకటేష్ కుటుంబ సమేతంగా హజరైయ్యారు.ఈక్రమంలోనే టి.జి.వెంకటేష్ చేతుల మీదుగా నూతన అన్నసత్ర సముదాయ భవనంను ప్రారంబించారు.ఈ సత్ర సముదాయ భవనంకు టి.జి.లక్ష్మి వెంకటేష్ భవన్ అని నామకరణం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఆర్యవైశ్యులకు ఎలాంటి సహకారం కావాలన్నా మా టి.జి.వీ.సంస్థల తరుపున ఎప్పుడూ ముందుడి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా అన్నసత్రానికి అడుగకుండానే టి.జి.వీ.సంస్థల తరుపున విరాళం అందజేసినందుకు సత్ర నిర్వహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి టి.జి వెంకటేష్,టి.జి భరత్‌లను కుటుంబ సమేతంగా వారిని ఘనంగా సత్కరించారు.ఈక్రమంలోనే గది దాతలను కూడా కుటుంబ సమేతంగా సత్ర నిర్వహులు సత్కరించారు. అన్నసత్రం ఆధ్యక్షులు మిడిదిడ్డి శ్యామ్ సుందర్,ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య,వాసవీ సత్రాల సముదాయం ఆద్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదవ తరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు

### - పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్



**నంద్యాల విద్య, జూన్ 1, ప్రభాతవార్త:** గత ఏప్రిల్‌లో జరిగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల 2వ తేది నుంచి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి మర్రెడ్డి అనురాధ గురువారం తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి అదేశాల మేరకు పరీక్షలు పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. జూన్ 2 తెలుగు పరీక్ష, 3న సెకెండ్ ల్యాంగేజ్, 5న ఇంగ్లీషు, 6 లెక్కలు, 7న సైన్స్, 8 సోషల్, 9న ఫస్ట్ ల్యాంగేజ్ పేపర్-1 10న ఓఎస్ఎస్ ల్యాంగేజ్ పేపర్-2 ఉంటాయి పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 వరకు నిర్వహిస్తారు. సప్లమెంటరీ పరీక్షలకు జిల్లాలో 11,449 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందుకు గాను 47 సెంటర్లలో పరీక్షలు 144 సెక్షన్ కింద అమలులో నిర్వహించనున్నారు. 47 పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంట్ అఫీసర్లను నియామకం చేయడం జరిగిందని, 468 మంది ఇన్విజిలేటర్ల నియామకం చేపట్టడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందిగా నిర్వహించేందుకు 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌ల నియామకం చేపట్టడం జరిగిందన్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లలో భద్రపరచడం జరిగిందన్నారు. పరీక్షా సెంటర్ల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని,ఇన్విజిలేటర్లు సైతం సెల్‌ఫోన్లు దూరంగా ఉంచాలని సూచించారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో నిరుద్యోగి

**ఉద్యోగం పేరుతో ఆరులక్షలు వసూలు**

**పోన్‌పే ద్వార చెల్లించిన కొప్పల మధు**

**పదిరోజుల పాటు పోన్‌పే చేసిన బాధితుడు**

**పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేసిన నిరుద్యోగి**



**ప్యాపిలి జూన్1 (ప్రభాతవార్త):** మానవుని ఆశలను అసరాగా చేసుకుని కేటుగాళ్ళు నట్టేట ముంచుతున్నారు. మారుతున్న కాలానుగుణంగా నేరాలు కూడ ఆధునికతను సంతరించుకున్నాయి. గతంలో దొంగలంటే గళ్లలుంగి, పెద్దపెద్ద మీసాలు, గంబీరంగా ఉండే ఆకారాలు గుర్తుకోస్తాయి. అయితే నేడు పెద్దమనుషులుగా చెలామణి అవుతూ నమ్మించి అందినంత మేరకు దండుకుంటున్నారు. సాంకేతికతను ఆధారంగా చేసుకుని డిజిటల్ దోంగతనాలకు ఘరానా దొంగలు పాల్పడతున్నారు. బ్యాంకు ఖాతాల నుండి సులభంగా డబ్బులను మూడోకంటికి తెలియకుండ మాయం చేస్తున్నారు. సైబర్ నేరాల తీరు, తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పోలీసుశాఖ అవగాహన కల్పిస్తున్నప్పటికి ప్రజలలో మార్పు రావడం లేదు. సైబర్ నేరగాళ్ళ ఉచ్చుల విద్యావంతులు పడి దోపిడికి గురవుతున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక నిరుద్యోగికి వలవేసి పోన్‌పే ద్వార కేవలం పదిరోజులలో ఆరులక్షల రూపాయలను వసూలు చేసి మోసం చేసిన సైబర్ నేరగాళ్ళపై ప్యాపిలి పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. మండలంలోని వెంగళాంపల్లె గ్రామానికి చెందిన కొప్పల మధు అనే వ్యక్తి బిఈడి వరకు చదువుకున్నారు. ఫేస్‌బుక్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇచ్చిన ప్రకటనలోని నెంబర్లను సంప్రదించారు. ఆర్‌బిఐలో ఉద్యోగాలు ఇపి ్పస్తామని నమ్మించి గత నెల 20 తేది నుండి జూన్ 1వరకు ఫోన్‌ఫే ద్వార ఆరులక్షల రూపాయలను నిరుద్యోగి నుండి వసూలు చేశారు. ఆరులక్షల రూపాయలను చెల్లించినప్పటికి ఉద్యోగం అవకాశాలు కనిపించక పోవడంతో మోసపోయినట్లు గుర్తించిన నిరుద్యోగి మధు ప్యాపిలి పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా బాధితుడు మధు మాట్లాడుతూ ఉద్యోగం వస్తుందన్న చిరుఆశతో ఆరులక్షల రూపాయలను చెల్లించామని తెలిపారు. ఫెస్‌బుక్‌లో వచ్చిన ప్రకటనను చూసి మోసపోయినట్లు వాపోయారు. గత పదిరోజుల నుండి ఐదు వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు దశల వారీగా ఫోన్‌పే చేసినట్లు వివరించారు. ఆరులక్షల రూపాయలను చెల్లించిన తరువాత మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసి ఆరులక్షల రూపాయలను వసూలు చేసిన సైబర్ నేరగాళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యావంతుడు ఏకంగా పదిరోజుల పాటు ఫోన్‌పే చేయడం ఏమిటని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఏది ఏమైనప్పటికి నిరుద్యోగులు, విద్యావంతులు అనే తేడా లేకుండ దోపిడి చేస్తున్న సైబర్ నేరగాళ్ళపై చర ్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. -

## పిడుగుపాటుకు ఇద్దరు కర్ణాటక వాసులు మృతి

**- నలుగురికి గాయాలు - పరామర్శించిన మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి**



**ఆలూరు, జూన్ 1,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం విరుపాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బొలగొట్ట గ్రామంలోని దేవాలయం సమీపంలో గురువారం సాయంత్రం భారీ ఉరుములు,మెరుపులకు పిడుగుపడి కరి బసవనగౌడ్(36),శేఖర్‌గౌడ్(34)ఇద్దరు సంఘటన స్థలంలోనే మృతిచెందారు. ఈ ఇద్దరు కర్ణాటక రాష్ట్రంలోని శిరుగుప్ప నియోజకవర్గానికి చెందిన వారిగా గుర్తించారు. అలాగే నలుగురు పిడుగుపాటుకు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆలూరు ప్రభుత్వ వైద్యశాల నందు మృతిచెందిన వారికి నివాళులర్పించారు. గాయాలపాలైన తిమ్మన్నగౌడ్,బసవనగౌడ్, విశ్వనాథ్, బోలగొట్టగౌడ్‌లను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అలాగే కర్ణాటక రాష్ట్ర మంత్రి నాగేంద్రతో పిడుగుపాటుకు గురై మృతిచెందిన వారిని కర్ణాటక ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాసు,తహశీల్దార్ మల్లికార్జున స్వామిలతో మాట్లాడారు. అలాగే డాక్టర్‌ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరేష్,వైకాపా నాయకులు దీపక్ తదితరులున్నారు.



# మండలంలో భారీ వర్షం



చెరువులా తలపిస్తున్న తేరుబజార్

**హొళగుంద, జూన్ 1,ప్రభాతవార్త :** మండలంలో ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మండలంలో సాయంత్రం 2గంటల పాటు ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు విద్యుత్ స్థంబాలు,రేకుల షెడ్లు కొట్టుకుపోగా చెట్లు విరిగి పడ్డాయి. ఉరుములు,మెరుపులకు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వర్షం రావడంతో రైతులు పత్తి విత్తనాలు నాటేందుకు సిద్దమయ్యారు. అలాగే మండలంలోని వాగులు,వంకలు పొంగిపొర్లాయి. వర్షం రాకతో ఎండతీవ్రత నుండి ప్రజలు ఉపశమనం పొందారు.

# శ్రీశైల ఆలయం 5 మంది ఉద్యోగులు బదిలీ

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్01,ప్రభాతవార్త :** ఏపి రాష్ట్ర దేవదాయ,దర్మదాయశాఖ ఉధ్యోగుల బదీలీల పర్వం ప్రారంబం అయింది.ఎండ్ల తరబడి ఆలయాల్లో తిష్ట వేసుకోని ఉన్నా ఉధ్యోగుల స్థాన చలనం ప్రక్రియను ముందుకు సాగిస్తూ గురువారంనాడు ఆయా అలయాలల్లో విధులను నిర్వర్తిస్తున్న ఉధ్యోగులకు ఉత్తర్వులను విడుదల చేసింది.ఈక్రమంలోనే శ్రీశైలందేవస్థానంలో ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావును శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంకు, ఎం.శ్రీనివాసరావు సీనియర్ అసిస్టెంట్‌ను శ్రీకాళాహస్తీశ్వరస్వామివారి దేవస్థానంకు,కె .శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్‌ను స్వయంభు శ్రీ వరసిద్దివినాయక స్వామి దేవస్థానం కానిపాకంకు,జి.రాఘవేంద్రకుమార్ జూనియర్ అసిస్టెంట్‌ను శ్రీకాళాహస్తీశ్వరస్వామివారి దేవస్థానం,యం.చంద్రశేఖర్‌రెడ్డి జూనియర్ అసిస్టెంట్‌ను శ్రీ మహనందీశ్వర స్వామి దేవస్థానంకు బదిలి చేసినట్లు దేవదాయశాఖ నుండి ఉత్తర్వులు విడుదల కావడం జరిగింది.తదుపరి కూడా మరికొందరి ఉధ్యోగుల బదిలీల ఉత్తర్వులు వేలువడనున్నట్లు తెలిసింది.



## మహిళల భవిష్యత్తుకు తెదేపా భరోసా...

**- టీడీపీ మేనిఫెస్టోతో వైకాపా నాయకుల్లో వణుకు మొదలైంది**

**నంద్యాల టెక్కె, జూన్ 01, ప్రభాతవార్త:** మహిళల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ భరోసా కల్పిస్తుందని అలాగే టీడీపీ మేనిఫెస్టోతో వైకాపాలో వణకు మొదలైందని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాష్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కైలాష్ మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన మహానాడులో టీడీపీ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లోని మహిళల కోసం ప్రకటించిన మేనిఫెస్టో మహిళా సాధికారత కింద మహిళలకు మేలు జరిగే విధంగా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలకు టీడీపీ ప్రాధాన్యత ఇస్తుందనడానికి చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోనే నిదర్శనమన్నారు. 18సం॥లు నిండిన ప్రతి మహిళకు రూ.1500, అలాగే ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుతూ ఉంటే అంతమంది పిల్లలకు సం॥రానికి రూ.15వేలు అందిస్తానని ప్రకటించారన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు అందజేస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి బృహత్తర పథకాలను ప్రవేశపెట్టడం చూస్తే టీడీపీ మహిళలకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థమవుతుందన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని, మహానా డులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోతో వైకాపా నాయకుల్లో కలవరం, వణుకు మొదలైందని అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు తెలుగుదేశం పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## సిఎం జగనన్నతో వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి



**వెల్దుర్తి, జూన్ 1,ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పత్తికొండలో వైఎస్సార్ రైతుభరోసా పథకం ప్రారంభానికి గురువారం వచ్చిన జగనన్నను సభా వేదిక వద్ద బొమ్మన రవిరెడ్డి కరచాలనం చేశారు. జగనన్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో కలిసి వైకాపా నాయకులను కలుస్తూ ముందుకు సాగారు. ఈ తరుణంలో కలిసిన రవిరెడ్డితో సిఎం మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవి గెలుపుకు,పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రజాసంక్షేమపథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు.

## పిడుగుపాటుకు గురై ఇద్దరికీ అస్వస్థత





**గడివేముల, జూన్01, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో గురువారం నాడు సాయంత్రం పిడుగు పడడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దూదేకుల మాబాషా, దూదేకుల మాసుమ్‌లు కొర్రపోలూరు రస్తాలోని కుందువాగు సమీపంలో ఉన్న పొలంలో పండించిన గోంగూరను తీసుకొచ్చేందుకు పొలానికి వెళ్లారు. సాయంత్ర సమయంలో భారీ వర్షానికి తోడు ఉరుములు, మెరుపులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో తమ పొలంలో వారిద్దరూ ఒకచోట ఉండగా సమీపంలోని చెట్టు పిడుగు పడడంతో వెంటనే అస్వస్థతకు గురయ్యారని, గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికి ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## సమాన పనికి.. సమాన వేతనం చెల్లించగలరు

**అవుట్ సోర్సింగు విధానం రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయాలి జాబ్ చార్టు కల్పించాలి.**



**కర్నూలు విద్య, జూన్ 1, ప్రభాతవార్త :** ఎ.పి. గవర్నమెంటులకు జీతం పెంపునకు, ఉద్యోగములు పర్మనెంట్ చేయుట ముఖ్యమంత్రికి వినతి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 17 సంవత్సరముల నుండి ఔటు రింగు వర్క్ ఇన్స్పెక్టర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నాము. అయితే మా తల్లిదండ్రులను మా పిల్లలను పోషించటానికి చాలా భారంగా ఉన్నది. పిల్లల ఫీజులు కూడా కట్టలేకపోతున్నాము. పెరిగిన నిత్యావసర ధరలకు జీతం సరిపోవటంలేదు. మాకు ప్రతి నెల ఇచ్చే జీతాలు రూ.16,411/- రూపాయలు మాత్రమే ఇంటి అద్దె, కరెంటు బిల్లు, బైక్ పెట్రోల్, స్కూల్ ఫీజులు అనారోగ్యానికి సంబంధించిన మందులు మొదలగు వాటి ఖర్చులకు జీతం రిపోవటంలేదు.ఈ మధ్య కాలంలో సచివాలయం సిబ్బందికి రూ. 30,000/-లు జీతాలు పెంచటం జరిగినది. కావున మా యందు దయవుంచి మాకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వవలసినదిగా అందుకు సంబంధించిన అధికారులకు ఉత్తర్వులు జారీ చేయమని ఆదేశించగలరని తమ యొక్క మిక్కిలిగా వేడుకొనుచున్నాము.అవుటు సోర్సింగు ఉద్యోగులకు వై. యస్. ఆర్. ఇల్లు ఇప్పించాలి. పదోన్నతులు కల్పించగలరు.ఈ కార్యక్రమంలో హనుమన్న రాష్ట్ర అధ్యక్షుడు ఎ.పి. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ,స్టేట్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు ,స్టేట్ ఎంప్లాయీస్ కాంట్రాక్ట్, వెల్ఫేర్ అసోసియేషన్, సూర్యారావు పేట, విజయవాడ.తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో గాలివాన భీభత్సం



**కొత్తపల్లి, జూన్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం గాలివాన భీభత్సం సష్టించింధి. హాఠాత్తుగా కురిసన గాలివానకు సింగరాజుపల్లె గ్రామంలో ఆంజినేయస్వామి గుడి వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. విధ్యుత్ స్థంభం విరగి రేకుల షెడ్డుపై పడడంతో ధ్వంసం అయ్యాయి. ఎదురుపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడం వలన జడ్డువారిపల్లె ఎదురుపాడు గ్రామాల మధ్య వాహానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విధ్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తమై విధ్యుత్ సరఫరాను నిలిపివేశారు.